

## బిజెపి ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకించండి!

--జిల్లా వ్యాప్తంగా 1000 చోట్ల మేడే జెండా ఆవిష్కరణలు..

2లో...

Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 108
సంచిక : 229
పేజీలు : 4
శనివారం, మే 02, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

# చిదిమేసిన వివాదం

## క్షణికావేశ నిర్ణయంతో కుటుంబం బలి




**టి మీడియా, మే 1 , ఖమ్మం :** క్షణికావేశం ఓ కుటుంబం మొత్తాన్ని బలితీసుకుంది. చిన్న కుమార్తె పుట్టు వెంట్రుకల వేడుకలకు సంబంధించి తలెత్తిన షాపింగ్ వివాదం ఏకంగా నలుగురి జీవితాలను చిదిమేసింది. క్షణికావేశంలో భర్త తీసుకున్న నిర్ణయం, భార్య అమానవీయ చర్య ఆ ఇంట్లో ఎవర్నీ లేకుండా తుడిచిపెట్టివేసింది. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని మామిళ్లగూడెంలో ఐదు రోజుల క్రితం వెలుగుచూసిన ఘటనలో కణతాల రితిక (3) అనే చిన్నారి హైదరాబాద్?లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి ప్రాణాలు విడిచింది.

ఖమ్మంలో తీవ్ర చర్చకు దారి తీసిన ఈ ఘటనపై ఏసీపీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం, మామిళ్లగూడెంలోని అద్దె ఇంట్లో నివసించే కణతాల రాము (30), అతని పెద్ద కుమార్తె దివ్య శ్రీ(5) గత నెల ఏప్రిల్ 26న అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. రాము భార్య రమ్య (28) అపస్మారక స్థితిలో, చిన్న కుమార్తె రితిక తలపై గాయాలతో ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. వెంటనే ఖమ్మంలోని సర్వజన ఆసుపత్రికి తరలించారు.

**చికిత్స పొందుతూ చిన్నారి మృతి**

**రమ్య కోలుకున్నట్లు కనిపించినా, మరుసటి రోజు** (ఏప్రిల్ 27) సాయంత్రం అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు లోనై ఆమె కూడా మృతి చెందింది. నీరసంగా ఉన్న రితికను మేనమామలు బుధవారం మధ్యాహ్నం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ చిన్నారి కూడా మృతి చెందినట్లు పోలీసులకు గురువారం రాత్రి సమాచారం అందింది.

**నిర్ధారణ అయ్యే అవకాశం**

దీంతో రాము సోదరుడు ఉపేందర్‌రావు ఫిర్యాదు మేరకు ఏసీపీ రమణమూర్తి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేపట్టారు. రమ్య బలవన్మరణానికి పాల్పడటంతో పాటు పిల్లలు ఇద్దరినీ చంపినట్టు ప్రాథమిక అంచనాకు మాత్రమే వచ్చామని వివరించారు. శవ పరీక్ష వివరాల ఆధారంగా పూర్తి స్థాయిలో నిర్ధారణ అయ్యే అవకాశముందని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

**షాపింగ్ వివాదం**

ఈ ఘటన వెలుగుచూసిన క్రమంలో ఘటనా స్థలిలో రాము మృతదేహం ఉబ్బిపోయి ఉండటం, ఇంకోపక్క పెద్ద కుమార్తె దివ్యశ్రీ మృతి చెంది కొద్దిగంటలే కావటంతో వారిది హత్యా? లేక ఆత్మహత్యా? అన్నది ఇప్పుడు పెద్ద మిస్టరీగా మారింది. కేసు ఛేదించడానికి పోలీసులు తర్జనభర్జన పడ్డారు. దివ్య శ్రీకి గాయాలు, చేతిపై నరాలు కట్? అయ్యి ఉండటాన్ని బట్టి తల్లే చంపిందని అనుమానించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమ్యను మృతి చెందక ముందు విచారణ చేయగా వివరాలు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

**చిన్న వేడుక కోసం వచ్చిన గొడవ**

చిన్న కుమార్తె పుట్టు వెంట్రుకల వేడుకలకు సంబంధించి తమ మధ్య వివాదం తలెత్తిందని, తన భర్త రాము బయటికెళ్లి పురుగు మందు తాగొచ్చి చనిపోయాడని రమ్య పోలీసులకు తెలిపింది. అనంతరం తన పెద్ద కుమార్తె దివ్యశ్రీని తానే హత్య చేసినట్లు ఒప్పుకుంది. ఆత్మహత్య చేసుకునేందుకు తాను ఎలుకల మందు తాగానని, చిన్న కుమార్తె రితికకు కూడా బలవంతంగా తాగించినట్లు వివరించింది. కేసు విచారణ చేసే క్రమంలో పోలీసులు ఇద్దరి ఫోన్ కాల్ డేటా, వారి నివాసం సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించినా అనుమానాస్పద కదలికలు ఏ మాత్రం కనిపించలేదు.






## రైతు కష్టంతో కాంట్రాక్టర్ వెటకారం

- మొక్కజొన్న కేంద్రంలో 'కమీషన్' దందా ఆరోపణలు

మిగతా 2లో

# రైతు కష్టంతో కాంట్రాక్టర్ వెటకారం

### - మొక్కజొన్న కేంద్రంలో 'కమీషన్' దందా ఆరోపణలు

**టీ మీడియా, మే 1, కొణిజర్ల:** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటను అమ్మేందుకు వచ్చిన రైతుల నుంచి అక్రమంగా వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి మొక్కజొన్న బస్తాకు రూ.20 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం భారతీయ కిసాన్ సంఘ్ (బి.కె.ఎస్) మండల అధ్యక్షుడు బండారు సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, కమీషన్లు చెల్లిస్తేనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్న విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.అదేవిధంగా, పంటను గోదాములకు తరలించేందుకు లారీలు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో రైతులు రోజులు తరబడి కేంద్రం వద్దే వేచి చూడాల్సి వస్తోందని పేర్కొన్నారు.



**కాంట్రాక్టర్ వైఖరిపై ఆగ్రహం**

లారీల ఏర్పాటు విషయంలో కాంట్రాక్టర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా, ఆయన నిర్లక్ష్యంగా స్పందించడంతో రైతు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "లారీలు పంపిస్తాం, మీరు వచ్చి గోదాముల్లో అన్‌లోడింగ్ చేసుకోండి" అని వెటకారంగా మాట్లాడినట్లు తెలిపారు. ఇది రైతులను అవమానించే విధంగా ఉందని మండిపడ్డారు.చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు రావాలి? రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న వారు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదు" అని బి.కె.ఎస్ నాయకులు ప్రశ్నించారు.

**చర్యలు తీసుకోవాలని డిమాండ్**

తనికెళ్ల కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అక్రమ వసూళ్లపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని, లారీలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని బి.కె.ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి.కె.ఎస్ జోన్ అధ్యక్షుడు మల్లెంపాటి రమేష్, జోన్ కార్యదర్శి మందనపు రామారావు, మండల కార్యదర్శి పెదమల్ల శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ ప్రముఖుడు తూము అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలా రెపరెపలాడిన జెండాలు

**టీ మీడియా, మే 1, చింతూరు:** చింతూరులో శుక్రవారం మే డే వేడుకలు నిర్వహించబడ్డాయి. సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శ్యామల వెంకటరెడ్డి స్మారక భవనం వద్ద జిల్లా నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకుడు సీసం సురేష్ మాట్లాడుతూ, కార్మికులు దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే దేశంలోని ప్రభుత్వ ఆస్తులు, ఖనిజ సంపదను దేశీయ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను ప్రజలు ప్రతిఘటించాలని కోరారు.మండల నాయకుడు పోడియం లక్ష్మణ్ మాట్లాడుతూ, మే డే బానిస జీవనానికి ముగింపు పలికిన రోజు అని, కష్టజీవుల ఐక్యతతో దోపిడీ శక్తులు ఓడిపోయిన చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. కార్మిక హక్కులు పోరాటాల ద్వారానే సాధ్యమవుతాయని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల నాయకులు కారం సుబ్బారావు, పల్లపు పెద్ద రాములు, కారం కొండయ్య, పి. సుబ్బారావు, రాజయ్య, పుల్లారావు, ఎస్.కే. షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లిలో మేడే ర్యాలీ

### పోరాటాలతోనే కార్మిక--కర్షక హక్కుల సాధన

**టీ మీడియా, మే 1, సింగరేణి (కారేపల్లి):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా శుక్రవారం కారేపల్లిలో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో కార్మికులు, కర్షకులు భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగి మేడే జెండాను ఎగురవేశారు.ర్యాలీలో పాల్గొన్న కార్మికులు పాలకుల కార్మిక--కర్షక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ నినాదాలు చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ బజార్‌లో హమాలి వర్కర్స్ యూనియన్, బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం, సినిమా హాల్ సెంటర్‌లో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, అంబేద్కర్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మిక చట్టాలు, ఉపాధి హామీ చట్టం, విద్యుత్ సవరణ బిల్లును ప్రభుత్వం తక్షణమేఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు పోరాటాల ద్వారానే సాధ్యమవుతాయని, వాటిని కాపాడుకోవడం కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కే. నరేంద్ర, ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కే. ఉమావతి, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి కేలోతు రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే చిత్తూలూరి వీరయ్య, ముక్క సీతారాములు, ఆరెల్లి శ్రీరాములు, హుస్సేన్, ఆదెర్ల గౌతమ్, కొమరయ్య, తలారి దేవప్రకాశ్, బానోత్ బన్సీలాల్, అన్నారపు కృష్ణ, పాసిన్ని నాగేశ్వరావు, ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు, పండగ కొండయ్య, కేసగాని ఉపేందర్, రేగళ్ల మంగయ్య, కొండలరావు, రవికుమార్, అజ్మీర శోభన్, సోమందుల నాగమణి, సూరబాక ధనమ్మ, కత్తి రామచంద్రు, ఇస్మాయిల్, పోతర్ల నాగేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, దాసరి మల్లయ్య తదితరులు హాజరయ్యారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**టీ మీడియా,మే1, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం అనంతరంతండా కి చెందిన ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్ బాబాయి వాంకుడొత్ కిషన్ – కాంతి ల కుమార్తె వివాహానికి వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులు కావేరి–వికాస్ లను ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, సుడా మాజీ డైరెక్టర్ కృష్ణ, ఏన్కూరు మండల మాజీ అధ్యక్షుడు బాణోత్ సురేష్, యువకులు సతీష్, అనిల్, సాయి, స్థానిక తదితరులు పాల్గొన్నారు.



## మిన్నంటిన మేడే సంబరాలు

### కార్మిక ఐక్యత వర్ధిల్లాలి!

**టీ మీడియా, మే1, కొణిజర్ల:** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలు శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు ఎర్రజెండాను ఆవిష్కరించి, శ్రామికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం కార్మికులు పరస్పరం మేడే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికులు చందా శ్రీను, పెద్దబోయిన నాగయ్య, లేడీబోయిన సైదులు, డేరంగుల సీతయ్య, గుగులోతు కృష్ణ, బానోతు తిరపయ్య, పెద్దబోయిన దర్గయ్య, పొదిల కొండలు, పుప్పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ముదిగొండలో మేడే వేడుకలు

### ఎర్రజెండాను ఆవిష్కరించిన కార్మిక నాయకులు

**టీ మీడియా, మే 1, ముదిగొండ:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలో శుక్రవారం వేడుకలు నిర్వహించబడ్డాయి. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ కళ్యాణ్, గ్రామ సర్పంచ్ ఉపేందర్, బట్టు పురుషోత్తం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూనియన్ నాయకులు ఇరుకు వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్, పల్లెపొంగు రవి, కృష్ణ, ఉపేందర్, నాగేశ్వరరావు, మహేందర్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికులు ఐక్యతను చాటుతూ నినాదాలు చేశారు.



## టి.సి.యస్. కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థి

**టి మీడియా, మే1,ఖమ్మం :** ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ టి.సి.యస్. కు తమ కళాశాలకు చెందిన విద్యార్థి చిల్లపల్లి శివరామ్ ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ క్వాలిఫైయర్ టెస్ట్ (ఎన్.క్యూ.టి.) ద్వారా ప్రవేశ పరీక్షలో పాల్గొని డిజిటల్ కేటగిరిలో ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శివరామ్‌ను అభినందించారు. టాటా కన్సల్టెన్సి సర్వీసెస్ (టి.సి.ఎస్.) లో సిస్టమ్స్ ఇంజనీర్ గ్రేడ్ సి-1కు తమ విద్యార్థి శివరామ్ ఎంపికవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. శిక్షణ కాలం అనంతరం శివరామ్‌కు 7.09 లక్షల వార్షిక ఆధాయం అందుకోనున్నట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అలుముకున్న ఆర్థిక సంక్షోభం, ఉద్యోగుల లేఆఫ్‌ల తరుణంలో తమ విద్యార్థి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించటం గర్వించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్‌కుమార్ తెలిపారు. పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమేనని తమ విద్యార్థి శివరామ్ నిరూపించినట్లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా॥ యన్. సవిత, కోఆర్డినేటర్ డా॥ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**టీ మీడియా,మే1, సింగరేణి (కారేపల్లి):** సింగరేణి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ పథకంలో ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు గురువారం గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఈసం మోతీరస్వామి, కారేపల్లి సంత ఆలయ మాజీ ఛైర్మన్ అడ్డగొడ ఇలయ్య రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సొంతింటి కలను ప్రభుత్వం నిజం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఉజ్వాల భవిష్యత్తుకు 'బాల భరోసా' ఒక వరం

## -జిల్లా కలెక్టర్ అంకిత్

**టి మీడియా, మే1 ,భద్రాద్రి కొత్తగూడెం:** స్థానిక జిల్లా కేంద్రంలోనిలి రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం లో జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "బాల భరోస" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినజిల్లా కలెక్టర్ అంకిత్మాట్లాడుతూ చిన్నారులఆరోగ్యమే లక్ష్యంగా, వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బాల భరోసా' కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలులి నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, పిల్లల్లో ఉండే,?న్యూరో డెవలప్‌మెంట్‌లి (నాడీ వ్యవస్థ సంబంధిత)లిసమస్యలు,?శారీరకఎదుగుదల లోపాలు, మానసిక వికాసంలో ఆలస్యం?వంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారాలి వారికి మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని , దానికి అనుగుణంగా జిల్లాలి మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యంలి కావాలన్నారులి . బాల భరోస" కార్యక్రమం ముఖ్య ఉద్దేశంలి సకాలంలో జోక్యం అని పిల్లలలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే, వెంటనే వైద్య నిపుణుల



పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించి, ఆ సమస్య తీవ్రతరం కాకుండాలి చూడాలన్నారులి . ప్రతి చిన్నారి శారీరక మరియు మానసిక స్థితిని నిశితంగాలి పరిశీలించి, అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం. చిన్నారులు ఆరోగ్యంగా, సంతోషంగా పెరిగేలా చూడటమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు.అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2061 కేంద్రాలలోలి నమోదైన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన పిల్లలను ఆర్బిఎస్కే టీముల ద్వారా ముందస్తు అనారోగ్య గుర్తింపులోలిభాగంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా జిల్లాలో ఉన్న 60000 మంది చిన్నారులను 42 ప్రశ్నల ద్వారా ఆన్లైన్ పోర్టర్లలో వివరాలనులినమోదు చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా పిల్లల అభివృద్ధిలో వెనకడుగు, న్యూరో డెవలప్మెంట్ మరియుశారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి ఈరోజు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ గారి నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణతో కూడిన పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి "బేటిబచావో" కార్యక్రమంలో భాగంగా "భేటీ జన్మోత్సవ్"నిర్వహించి నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు బేటి జన్మోత్సవ్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్,డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్ డాక్టర్లు, జిల్లా స్థాయి ఆర్బిఎస్కే సిబ్బంది, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు ,అంగనవాడిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత పరిమాణాలు పాటించాలి

**టి మీడియా, మే1 , చండుగొండ**

ధాన్యం కొనుగోళ్ళల్లో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ అంకిత్ అధికారులకు ఆదేశించారు. మండలంలోని దామరచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు చేస్తున్న తీరు, తెన్నులను, రికార్డులను పరిశీలించారు. తేమశాతం పరిశీలించే మాయిశ్చరైజింగ్ యంత్రం పనితీరును ఆయన పరిశీలించారు. ప్రభుత్వం రైతులకు అనుకూలంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు లాభపడే విధంగా అధికారుల పనితీరు ఉండాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి ఆయ్యేలా అధికారులు పనిచేయాలన్నారు. లబ్దిదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా అధికారుల పనితీరు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడఓ ఖాన్, ఏఓ వినయ్ పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ముందుకు సాగండి

**టి ఆర్ వి కే ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు గుండాల కృష్ణ**

**టి మీడియా, మే1,ఖమ్మం** :కార్మికులు వారి సమస్యల పరిష్కారానికి మేడే స్ఫూర్తి తో ముందుకు సాగాలని టి ఆర్ వి కె ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు గుండాల కృష్ణ పిలుపునిచ్చారు.మేడే సందర్భంగా సంఘం ఆద్వర్యంలో స్థానిక మమతా హాస్పటల్ రోడ్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన మేడే వేడుకలకు ఆయన అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ గావించారు.ఈ సందర్భం గా సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ ఉపేందర్ అద్యక్షతన జరిగిన సభలో కృష్ణ మాట్లాడుతూ కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఎంతో కష్టపడి అన్ని దేశాలలో లక్షలాదిగా కార్మికులు ఉద్యమాలు చేసి సాధించుకున్నది మేడే అని తెలిపారు.అనేక రంగాల్లో కార్మికులు తన చమటను చిందించి పని చేస్తున్నారని దేశం,రాష్ట్ర, మానవ ప్రగతికి కార్మికులు ఎంతో ముఖ్యమని కార్మికులు పనిచేయటం ఆపేస్తే మొత్తం ప్రపంచం స్తంభిస్తుందని అన్నారు.కార్మికుల త్యాగాలు, వాళ్ళ కష్టాన్ని యావత్ సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది అని అన్నారు..బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ పదేళ్ల



పాలనలో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టారని తెలిపారు.కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక విధాలుగాఆదుకున్నారన్నారు..కార్మికుడు పొరపాటున చనిపోతే, గాయపడితే పిల్లల చదువు, పెళ్లిళ్లకి ఆ వెల్ఫేర్ బోర్డు ద్వారా సహాయం అందించారని తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రామికులు,కష్టజీవుల కష్టాలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అని ఆరోపించారు పేదవాళ్ల గురించి పట్టించుకునే ప్రభుత్వం కాదు అని ఏద్దేవా చేశారు.కార్మికుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉంది కార్మికుల పక్షాన అండగా ఉండేందుకు బీఆర్టియు సిద్ధంగా ఉండాలి.కార్మికుల ఉసూరు తీసేలా వున్న నాలుగు లేబర్ కోడ్ లో రద్దు చేసేలా కార్మికులు వారి గళం విప్పాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యూ.శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కే.షరీఫ్ మియా,డివిజన్ నాయకులు గుడిసె రమేష్,కండగట్ల నాగేశ్వర రావు, హనుమంత రావు,వర ప్రసాద్,ఆనంద రావు,వీరబాబు,రవి,శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మికోద్యమాలు

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు
- పాల్వంచ, గూడెంలో ఘనంగా ఉత్సవాలు

**టి మీడియా, మే1, కొత్తగూడెం**

కేంద్రంలో ఎన్డీఏ అధికారం చేపట్టాక కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను మోదీ కాలరాశారని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు ఆరోపించారు. శుక్రవారం 140వ మే డే ఉత్సవాలను కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పాల్వంచ నవభారత్ ప్రధాన గేట్ వద్ద సీఐటీయూ సీనియర్ నాయకులు అప్పారావుతో కలిసి జండావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మేడే 140 సంవత్సరాల చరిత్రలో ఇంత నిర్బంధం ఎప్పుడు ఎవరు చూసి ఉండరని అన్నారు. చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి కార్మికులు స్వేచ్ఛగా కార్మిక దినోత్సవం కూడా చేసుకోకుండా మోడీ నిరంకుశంగా అడ్డుపడుతున్నారని అన్నారు. మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వత్తాసుపలకటం దుర్మార్గమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మోడీ తీసుకువచ్చిన కోడ్లను అత్యంత వేగంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డా రవికుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి, సిపిఎం పట్టణ కార్యదర్శి తులసిరాం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్య, ఐద్వా పట్టణ కార్యదర్శి సత్యవాణి, నవభారత్ మాజీ ఉద్యోగులు ఎండి ఇమామ్, రాములు పట్టణ కమిటీ సభ్యులు నిరంజన్, కాంతి, మాధవి నవభారత్ కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, సభ్యులు గోపాలకృష్ణ, సుధీర్ కుమార్,యాకుబ్ ఆటో యూనియన్ నాయకులు నగేష్, నవభారత్ కార్మికులు, కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయు పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, టీఎంఎస్ఆర్‌యు రాష్ట్ర నాయకులు రాజేష్, మాతంగి రాజేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, అంబాల దుర్గమ్మ, నందిపాటి రమేష్, పాల్గొన్నారు.

# పలువురు పోలీసు అధికారుల పదవీ విరమణ

- అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు
- పోలీస్ శాఖలో విశిష్టసేవలందించారు

**టి మీడియా, మే1, కొత్తగూడెం**

పోలీసు శాఖలో అనేక సంవత్సరాలుగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన పలువురు పోలీసు అధికారులు గురువారం పదవీ విరమణ చేశారు. ఇందులో ఐదుగురు ఏఎస్ఐలు, ఒక హెడ్ కానిస్టేబుల్ ఉన్నారు. వీరిన జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొమరారం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.తాతారావు, డిఏఆర్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న టి.వెంకట్రావు, అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ నందు ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న టి.వెంకట సుబ్బారావు, ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అబ్దుల్ ఘని, డిఏఆర్ నందు ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కొరసా నాగేశ్వరరావు, డిఏఆర్ నందు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు బి.శ్రీరామ్‌లు పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ పొందిన ఈ ఆరుగురు అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మల్లయ్య స్వామి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సుమారు 40 ఏళ్ల పైగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. పోలీసు అధికారుల సంఘం సభ్యులు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ



కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఇతర అధికారులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.